# ఉగాది మినీకథల పోటీలో కన్సొలేషన్ బహుమతి రు.75/-పొందిన కథలు

తన భర్త తనని దగాచేసి పోయాడంటూ రాజ్యలక్ష్మి అనే ఆమె మేజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేటు కంప్లైంటు ఒకటి దాఖలు చేసుకుంది.

మేజిస్ట్రేట్ దానిని పరిశీలనకు తీసుకున్నాడు. గౌరవనీయులైన న్యాయమూర్తులు పట్టణ నల్గవ మేజిస్ట్రేట్ కోర్టువారి దివ్యసముఖమునకు ఇందుపల్లి రాజ్యలక్ష్మి దాఖలుపరుచుకునే పిటీషను.

అయ్యా!

ఇందుపల్లి రాజ్యలక్ష్మి అనే పేరుగల ఈ పిటీషనుదారునైన నేను, ఈ పట్టణంలో గత రెండు సంవత్సరములుగా రాళ్ళపల్లి వారి వీధిలో ఇంటి నెంబరు 7–3–10లో నా భర్తతో కాపురముంటున్నాను.

నా భర్తగారైన శ్రీ ఇందుపల్లి నారాయణమూర్తిగారు నన్ను దగాచేసిపోయినారు. ఆయన వలన జరిగిన దగా కారణంగా నా జీవితం సర్వస్వం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. నా పిల్లలూ- నేనూ ఏంచేయాలో తోచని అయోమయావస్థలో వున్నాము.

మా తల్లిదండ్రులు నాకు పెళ్ళిచేయడానికి అష్టకష్టాలు పడ్డారు. మా కుటుంబం ఏమంత వున్న కుటుంబం కాదు. నాకు చాలా సంబంధాలు వచ్చినా నా తల్లితండ్రులు కొన్నింట్లో కట్నం ఇవ్వలేక, కొన్నింట్లో మరికొన్ని మర్యాదలు జరపటానికి తాహతు చాలక నా పెళ్ళిచేయలేకపోయారు.






పుట్టినప్పట్నుంచీ పెరిగింది తణుకుదగ్గర వడ్లూరులో. విద్యాభ్యాసం చెప్పుకోతగ్గదికాదు. పుస్తకాల్ని చదవటం తక్కువా. లోకాన్నీ, లోకంలో మనుషుల్ని చదవటం ఎక్కువ: దాని ఫలితమే ఈ కథా రచన. ఆడదానికి ఈనాడు ఎన్నో సమస్యలున్నాయి. ఆ సమస్యల్ని మించిన సమస్య ఐదోతనం. అది కోల్పోయిన ఆడది పనికిరాని పేకముక్కే. ఇద్దరన్నయ్యలకూ, ఒక అక్కయ్యకు ముద్దుల చెల్లెల్ని.

నన్ను అభిమానించే ఇద్దరు స్నేహితులు రాజీ- సుబ్బులక్ష్మిలకు ఈ కథ అంకితం!

—కొత్తపల్లి రామసీత

చివరకు సదరు నా భర్తగారైన శ్రీ ఇందుపల్లి నారాయణమూర్తిగారు సహృదయంతో నన్ను పెళ్ళి చేసుకునేటందుకు అంగీకరించటంతో నా కన్నెచెర తొలగిపోయింది.

వారు ఆశించకపోయినప్పటికీ నా తల్లితండ్రులు వారి శక్తిమేరకు కట్న కానుకలు ఇచ్చి వారితో నా వివాహం జరిపించినారు. వేద మంత్రాలతో మంగళ వాయిద్యాల మధ్య పెద్దలు దీవిస్తూండగా నా మెళ్ళో వారు తాళి కట్టినారు.

కష్టంలోనూ-సుఖంలోనూ వారు నన్ను తమ జీవిత భాగస్వామినిగా ఎంచి విడవకుండా కాపురం చేస్తానని ప్రమాణం చేసినారు.

రెండు సంవత్సరాలుగా నాతో వారు బాగానే కాపురం చేసినారు. నన్ను ప్రేమగానే చూసుకునేవారు.

ఆ ప్రేమ ఫలితంగా వారివలన సంతానం కూడా కలిగింది. ఒక బాబు, ఒక పాపతో మేము సంతోషంగానే వున్నాము. వారితో నాకు ఏ అభిప్రాయభేదం లేదు.... వారి

మాటే నాకు వేదం.... వారి వాక్యమే నాకు శిరోధార్యంగా వుండేది. అలా వుంటూ సహధర్మచారిణి అనే పదానికి అన్ని విధాలా న్యాయం చేస్తున్న నన్ను వారు అతిఘోరంగా అన్యాయం చేసినారు.

అదెంత దగా అంటే ఏ ఆడదీ భరించలేనటువంటి దగా చేసిపోయినారు. క్రిందటి శనివారం అంటే ది 14—2—81 సాయంకాలం ఆరు గంటలకు ఆఫీసు నుంచి వస్తూ మెయిన్ బజార్లో వారి స్కూటర్ లారీని ఢీకొనగా అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు.

హఠాత్తుగా నన్ను దిక్కుమాలినదాన్ని చేశారు.

నా నుదుట కుంకుమ చెరిపేశారు.

నా తాళిబొట్టు తెగిపోయేలా చేశారు.

నన్నూ-పిల్లల్ని అనాధల్ని చేసేశారు.

అగ్నిసాక్షిగా నూరేళ్ళు కాపురం చేస్తానని ప్రమాణం చేసిన మనిషి దగా చేసిపోవటం న్యాయమేనా ? పసుపు కుంకుమలతో సౌభాగ్యవతిగా వుంచవలసిన నన్ను ఏకాకినిచేసి వెళ్ళిపోవటం అన్యాయం కాదా ?

అలా అర్ధంతరంగా దగాచేసిపోవటం వలన నేనెంత నష్టపోయానూ ?.... నా జీవితం ఎంత దుర్భరమైపోయిందీ? కనుక ఈ నా పిటీషనును పరిశీలించిసదరు కోర్టు వారు దయచేసి నాకు న్యాయం జరిపించగలరని నమ్మతూ చేతులు జోడించి కోరుతూ ప్రార్థిస్తున్నాను.

ఇట్లు
పిటీషనుదారు
ఇందుపల్లి రాజ్యలక్ష్మి
ఇంటి నెం. 7.3.10.
రాళ్ళపల్లివారి వీధి
విశాఖపట్నం—4.

ఆ పిటీషను చదివిన మేజిస్ట్రేటుకు మతిపోయింది.

ఆ పిటీషనుదారుమీద ఆయనకు కోపం రాలేదు.

జాలికల్గింది.

చిరాకు వేయలేదు. సానుభూతి కలిగింది. భర్త భార్యని వదలి వెళ్ళిపోతే కోర్టుకు విన్నవించుకోవటం మామూలే .... అటువంటి కేసులు పరిశీలించి న్యాయం జరిపించటం కూడా సర్వసాధారణమే.... ఈ కేసులో న్యాయం ఎలా జరిపించాలి ?.... శిక్ష ఎవరికి వేయాలి ? పోయిన ఆమె భర్తకా ?.... పరిపూర్ణమైన ఆయుష్షుని అతనికి పోయని ఆ భగవంతుడికా ?

మేజిస్ట్రేట్ ఆలోచిస్తూ వుండిపోయాడు సమస్యకు సమాధానం దొరక్క !


# ఋణం

వ్యాపారాభివృద్ధి కోసం ఆకర్షణీయమైన షరతులమీద భవనం, వ్యాపారం, షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు వగైరాలపై రు. 20,000 లేక ఆపైన ఋణం లభించును.

వ్రాయండి లేదా సంప్రదించండి. ఫోన్ : 395126

**SUPREME CORPORATION (BANKERS)**
F-15, "EVEREST" 7th Floor, Near Famous cine laboratory,
Tardeo Road, BOMBAY-400 034.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో.

"బాలజ్యోతి" చదివి ఆనందించండి!

అతి త్వరలో పత్రికా ప్రపంచంలో
వినూత్న ప్రయోగంతో
మరో తెలుగు సచిత్ర మాస పత్రిక

# ఈ నెల ఆణిముత్యాలు

ప్రతి నెలా కథా కవితల పోటీ నిర్వహించే
ఏకైక సచిత్ర మాస పత్రిక

ఇందులో :

- ❋ ప్రతి నెలా బహుమతి కథలు, కవితలు
- ❋ ప్రముఖ రచయిత(త్రు)ల మొదటి కథలు.
- ❋ సరికొత్త ఫజిల్, సెంటర్ స్ప్రెడ్.
- ❋ ఈనెల నెలత. ఈనెల కాలక్షేపం.
- ❋ ఈనెల సినిమా, జోక్స్ ఇంకా ఎన్నెన్నో క్రొత్త శీర్షికలతో...
- ❋ సైజు 1/8 డెమ్మి వెల రూపాయి మాత్రమే
- ❋ ఏజెంట్లకు ఆకర్షణీయమైన కమీషన్.

వివరాలకు : మేనేజర్, ఈ నెల ఆణిముత్యాలు
చిత్తూరు నార్త్,
చిత్తూరు-517 004.